పి. వి రంగారెడ్డి (జన): ఈ డబ్బులో కేంద్ర ప్రభుత్వం కూడా కొంత సబ్సిడీగా ఇచ్చింది కాబట్టి విచారణకై కేంద్ర నోడల్ ఏజన్సీకి పంపడానికి జరిపించారా.

ఎన్. ఎస్ రాజు (జన): ప్రాదమిక విచారణ తరువాత పూర్తి విచారణకు ఎందుకు వెళ్ళలేదు?

మంత్రి:— ప్రాదమిక విచారణ చేసిన వ్యక్తిపై ఆక్షేపణలు వచ్చాయి.

రాజగోపాల్ నాయుడు (కాం): ప్రాదమిక విచారణ జరిపిన హనుమంతారెడ్డిని ఎందుకు సస్పెండ్ చేశారు?

మంత్రి:- ఈసందర్భంగా హనుమంతారెడ్డిపై ఏ తర్య తీసుకోలేదు

వై. వి. కృష్ణారావు:-హనుమంతారెడ్డిని ప్రాదమిక విచారణ నివేదిక ఇవ్వమని నియమించారా? లేక సమగ్ర విచారణ నివేదిక ఇవ్వమని నియమించారా?

మంత్రి: గౌరవ సభ్యులు అపోహ పడవలసిన అవసరం లేదు. త్వరలోనే పూర్తి విచారణకు సంబంధించిన నివేదికను సభ ముందు పెడతాము. సి. బి. ఐ. దర్యాప్తు అవసరం లేదు

## శాసనసభలో సవరణ బిల్లులు

### ప్రతిపాదన

హైదరాబాద్, ఫిబ్రవరి 6

1974 డిసెంబరు 18 వ రాష్ట్రగవర్నర్ జారీ చేసిన ఆరినెన్సుల స్థానే నేడు శాసనసభలో రెండు సవరణ బిల్లులను ప్రవేశపెట్టారు.

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) గుర్రం పందెం, పన్ను సవరణ బిల్లు (1975)ను ఆంధ్రప్రదేశ్ వివాదం పన్ను సవరణ బిల్లును ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రవేశపెట్టారు.

అటవీ శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్నారు, ఏ పి రిజర్వ్‌డ్ ఫారెస్టు జారీ చేసిన ఆరినెన్సు సవరణ బిల్లు (1975) ను ప్రవేశపెట్టారు.

## ధేపాల్‌కోసం పోరాటం

ముస్కాట్, ఫిబ్రవరి 6

పర్షియా సింధుశాఖలోని ఒమాన్ దేశంలో సుల్తాన్ పాలనకు, అమెరికా సైనికనిపుణులు తర్ఫీదునున్నారు.

ఒక వక్కమంది ఇరాన్ తమదేశానికి యుద్ధ విమానాలు పంపుతోంది ఇప్పటికే 2000 మంది ఇరాన్ సైనికులు, హెలికాప్టర్లు, వారీ శతఘ్నులతో "ఓమాన్ ప్రజా విముక్తి సంఘం" పేరుపై దాడులు జరుపుతున్నారు. బ్రిటిష్ వలసగా ఉన్న యీ ప్రాంతంలో ప్రత్యక్షంగా బ్రిటిష్ పాలన లేనప్పటికీ వారి సైనికాధికారులే సుల్తాన్ పేరు లతో నాయకత్వం వహిస్తారు.

దేశ బడ్జెట్‌లో 40 శాతం. అంటే ఏటా 37.5 కోట్ల డాలర్లు సైన్యంమీద ఖర్చుపెట్టే మూడు సంవత్సరాలనుండి ఉన్నప్పటికీ విముక్తి పేరుపై సుల్తాన్ ఏకతంత్ర పాలనకు పోరాడుతున్నారు ప్రపంచంలో అతి ముఖ్యమైన మానెటాలాండ్ కేంద్రాలున్నతీ కీలకమయిన ప్రాంతంపై అమెరికా కేంద్రీకరిస్తోంది,

పర్షియా సింధు శాఖలో అమెరికా ఇతర నౌకాదేశాలుబహాటంగానైనా నిరసిక్కోళ్ళచేసుకోవాలని నౌకాసమీపా నౌకలుల్లో సుల్తాన్ ఒక్కడే కోరుతున్నాడు. దేశమంతటినీ సైనిక శిక్షణా కేంద్రంగా మార్చినందువల్ల ఎదేశ పైనిక సాయంపై సుల్తాన్ విపరీతంగా ఆధారపడవలసి వచ్చింది. అమెరికా మంది అధునాతన ఆయుధాలూ, ఆ వెంట "నిపుణులూ, సలహాదారు" రాక ఎక్కువయింది సుల్తాన్ శాస్త్రవానికి కీలుబొమ్మగా మారాడు.

ఎంత చేసినప్పటికీ రోజూరోజుకీ అత్యధిక భాగంలో విముక్తి ప్రాంతాలు ఎక్కువకుంటా సుల్తాన్ విరోధించలేక పోయారు రోపార్ ప్రజా విముక్తి సంఘటన అనేక ప్రాంతాల్లో సమిష్ట వ్యవసాయం, నిరక్షరాస్యత నిర్మూలనకు పాఠశాలలను ఉపయోగించి నిర్వహిస్తోంది అత్యంత శక్తివంతమైన అధునాతన విమానాలను గిల్లాలు కూల్చివేస్తున్నాడు.

# పెరూలో అత్యవసర పరిస్థితి

## కళాశాలస్థాయివరకు ఉచిత విద్య

### వెనుకబడిన కులాల విద్యార్థులకు

హైదరాబాదు, ఫిబ్రవరి 6

వెనుకబడిన కులాల విద్యార్థులకు, వారి కుటుంబాల ఆదాయం రు. 3600 లకు మించకుండా వున్నవారికి కళాశాల స్థాయి వరకు ఉచిత విద్యా సౌకర్యం ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సాంఘిక సంక్షేమమంత్రి శ్రీరాజం శ్రీరామమూర్తి ప్రకటించారు.

ప్రభుత్వం జారీచేసిన జి. ఓ. అసెంబ్లీ యేట్ చేయబడిన, ఎయిడెడ్ సైన్సేటు కళాశాలకు కూడా వర్తిస్తుందని శ్రీ యస్. శ్రీనివాసులురెడ్డి, శ్రీ వి. రామకృష్ణ తదితరుల ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు.

ఆ మేరకు విద్యాశాఖ కూడా ఒక జి. ఓ జారీచేసిందని ఆయన తెలియజేశారు.

జి. ఓ ను అమలు రంగా అమలుజరిపేట్లు ప్రభుత్వం చూస్తుందనీ, ఎ కళాశాలైనా ఫీజులు వసూలు చేసే వాటిని వెనుకబడిన కులాల విద్యార్థులకు తిరిగి రివంబు యిస్తుందనియుతుందనీ చెప్పారు.

రూపాయి విలువ పడిపోయిన దృష్ట్యా కుటుంబ గరిష్ట ఆదాయం రు. 3600 నుండి ఎక్కువ మొత్తానికి హెచ్చించాలని ప్రభుత్వం తీవ్రం

# ముడిసరుకుల సర్వినియోగంపై సమగ్ర దర్యాప్తుకు డిమాండ్

## శాసనమండలిలో ప్రతిపక్ష సభ్యులచే

హైదరాబాద్, ఫిబ్రవరి 6

లోగన్ పారిశ్రామిక సంస్థలకు సరఫరా చేసిన ముడిసరుకుల పంపిణీపై సమగ్ర విచారణ జరపడానికి విధిమించిన కమిటీని నియమించాలనీ నేడు శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ముడి పదార్థాలు కోటాను సంస్థలపేరు తెలుసుకోకుండానే సరఫరా చేసినట్లు పరిశ్రమల మంత్రి ఒప్పుకున్నారు.

గత నాలుగు సంవత్సరాలుగా లోగన్ పారిశ్రామిక సంస్థల విషయంపై సభలో తర్జన భర్జనలు జరుగుతోంది. ప్రభుత్వం దీనిపై కఠినమైన చర్యలు చేపట్టడానికి వీలు కమిటీ నియమించడం విచారణ జరిపించడానికి కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. విశ్వనాథరావు డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ వెంగళ్‌రెడ్డి అడిగిన ప్రధాన ప్రశ్నకు జవాబుగా 600 మిల్డ్‌స్టీల్, 57 అల్యూమినియం, 84 స్టెయిన్‌లెస్‌స్టీల్ లోగన్ కంపెనీలకు ముడిసరుకు సరఫరా చేసినట్లు పరిశ్రమల మంత్రి శ్రీ ఎన్.రెడ్డి తెలియచేశారు.

ఈ సంస్థల రిజిస్ట్రేషన్ రద్దుపరచి ముడిసరుకు సరఫరాను నిలిపివేసినట్లు చెప్పారు.

పాలకుర్తి వెంకటరావు (కాం), లోగన్ పారిశ్రామిక సంస్థలను ప్రోత్సహిస్తున్న అధికారులపై తర్జన తీసుకున్నారా?

మంత్రి: అనుమానంవచ్చిన అధికారుల సందర్శించి ట్రాన్స్‌ఫర్ చేశాము విచారణ జరిపిన తరువాత దోషులపై కఠినతర్జన తీసుకుంటాం.

కె. యల్. మహేంద్ర (కమ్యూనిస్టు): పేర్లు తెలియకుండానే ముడి పదార్థాల కోటాను సరఫరా చేశారా?

మంత్రి: అవును.

యల్. యస్ రాజు (జనతా పక్షం): పై. వి. కృష్ణారావుగారి మాటనాలో నేను ఏకీభవిస్తున్నాను.

మంత్రి: తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకున్నాము. అందుకు సంబంధించిన ప్రభుత్వ వ్యత్తర్వులను అధికారులకు నిన్నటే జారీచేశాము. సరా కమిటీని నియమించవలసిన అవసరములేదు.

మహేంద్ర: పదార్థాలను పత్తి చేయని కంపెనీలకు యూనిట్ వారీగా ముడిసరుకుల సరఫరా కొనసాగుతూనేవుంది ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడానికి సంసిద్ధంగా వున్నట్లు ప్రకటించినప్పుడు వారా కమిటీని యెందుకు నియమించరాదు. ముడిసరుకు (యువము) సరఫరాకు సంబంధించిన నిబంధనలు అండ పాలసీ యూనిట్‌కు కూడ సరఫరా చేయడానికి అవకాశం వుండే విధంగా వుంది. జాబితా మార్పు చెయ్యాలి.

అక్కిరాజు రామయ్య (కాంగ్రెస్): 900 లోగన్ కంపెనీలు వున్నట్లు మంత్రి ఒక పత్రికా ప్రకటించారు. 600 మిల్లర్ మాత్రమే వున్నట్లు ఇప్పుడు తెలియజేస్తున్నారు. కాబట్టి తగిన చర్యలు తీసుకోవాలి

మంత్రి: ఇకముందు లోగన్ కంపెనీలు రిజిస్టరు చేయకుండా ముడిసరుకులను దుర్వినియోగ చేయనిరీతిలో నిబంధనలను సవరిస్తూ త్వరలోనే ఉత్తర్వులు తీసుకుంటాం.

కె. యల్. నరసింహారెడ్డి (కమ్యూనిస్టు): పేర్లు తెలియకుండానే ముడి పదార్థాల కోటాను సరఫరా చేశారా?

మంత్రి: అవును.

యల్. యస్ రాజు (జనతా పక్షం): పై. వి. కృష్ణారావుగారి మాటనాతో నేను ఏకీభవిస్తున్నాను.

గత నాలుగు సంవత్సరాలుగా లోగన్ పారిశ్రామిక సంస్థల విషయంపై సభలో తర్జన భర్జనలు జరుగుతోంది ప్రభుత్వం దీనిపై కఠినమైన చర్యలు చేపట్టడానికి సభ కమిటీ నియమించి పరిశీలించి నివేదిక సమర్పించడానికి కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. విశ్వనాథరావు డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ వెంగళ్‌రెడ్డి అడిగిన ప్రధాన ప్రశ్నకు జవాబుగా 600 మిల్డ్‌స్టీల్, 57 అల్యూమినియం, 84 స్టెయిన్‌లెస్‌స్టీల్ లోగన్ కంపెనీలకు ముడిసరుకు సరఫరా చేసినట్లు పరిశ్రమల మంత్రి శ్రీ ఎన్.రెడ్డి తెలియచేశారు.

ఈ సంస్థల రిజిస్ట్రేషన్ రద్దుపరచి ముడిసరుకు సరఫరాను నిలిపివేసినట్లు చెప్పారు.

పాలకుర్తి వెంకటరావు (కాం), లోగన్ పారిశ్రామిక సంస్థలను ప్రోత్సహిస్తున్న అధికారులపై తర్జన తీసుకున్నారా?

మంత్రి: అనుమానంవచ్చిన అధికారుల సందర్శించి ట్రాన్స్‌ఫర్ చేశాము విచారణ జరిపిన తరువాత దోషులపై కఠినతర్జన తీసుకుంటాం.

కె. యల్. మహేంద్ర (కమ్యూనిస్టు): పేర్లు తెలియకుండానే ముడి పదార్థాల కోటాను సరఫరా చేశారా?

మంత్రి: అవును.

యల్. యస్ రాజు (జనతా పక్షం): పై. వి. కృష్ణారావుగారి మాటనాతో నేను ఏకీభవిస్తున్నాను.



బుధవారంనాడు వర్షాలు నమ్మే కారణంగా రామవరప్పాడు రింగ్ రోడ్డుపై నిలిచిపోయిన లారీలు

## రెవిన్యూ మంత్రికి స్పీకర్ ఆదేశం

హైదరాబాదు, ఫిబ్రవరి 5

ఆంధ్ర ప్రదేశ్ భూమిశిస్తు (అదనపు పన్ను) బిల్లు అమలుపై ప్రభుత్వానికి అయ్యే అప్పులపై రేపు సభలో ఒక ప్రకటన చేయాలని స్పీకర్ శ్రీ జి. దశరథరామిరెడ్డి నేడు రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డిని ఆదేశించారు.

సీపీఎల్ నెమ్మదిగా వ్యవసాయ శ్రీ ఎ. శ్రీరాములు లేవనెత్తిన పాయింట్ ఆఫ్ ఆర్డర్ పై స్పీకర్ ఈ ఆదేశమిచ్చారు.

నిన్న మంత్రి ప్రతిపాదించిన సవరణం సక్రమంగా లేదని ప్రభుత్వం చేయవలసిన పనికి అప్పులగురించి తెలిపి అర్థిక మెమోరాండం బిల్లులో లేదని శ్రీ శ్రీరాములు అన్నారు.

బిల్లు అమలుకు అయ్యే అప్పు గురించి ఈ దశలో చెప్పడం సాధ్యంకాదని మంత్రి బదులుగా ఒక నోట్ అప్పులు ఎప్పైనావుంటే అంతరాయం తెలుపగలని ప్రతిపక్షం కాదిలించింది. చాలాసేపు వాదనలు జరిగిన తరువాత స్పీకర్ రూలింగ్ ఇచ్చారు

## 4 గురు ఆర్.టి.సి. ఉద్యోగుల సస్పెన్షన్

హైదరాబాద్, ఫిబ్రవరి 5

ఇటీవల ముషీరాబాద్‌లో ఆర్. టి. సి పెట్రోల్ పంపింగ్ పద్ధతిపట్టి సంభవించిన అగ్నిప్రమాదాన్ని పురస్కరించుకొని 4 గురు అర్. టి. సి. ఉద్యోగుల్ని కాంట్రాక్టర్ సస్పెండ్ చేసింది.

ఈ అగ్నిప్రమాదంలో దు. 12 లక్షల ఆస్తి నష్టపోయింది.

అగ్నిప్రమాదం సంభవించి నప్పుడు డ్యూటీలో వున్న ఒక మెకానిక్ ఇంజనీరును, ఒక మోటార్ వెహికిల్ ఇంజనీరును, మరో ఇద్దరు సెక్యూరిటీ గార్డులను సస్పెండ్ చేయడం జరిగింది

ఫిట్నెస్ సర్టిఫికెట్ లేనివారిని సస్పెండ్ చేయడం జరిగింది

## తక్షణమే జెనీవా శాంతి సభ

### బోవియట్, ఈజిప్టుల సంయుక్త ప్రకటన

కైరో, ఫిబ్రవరి 5

పాలస్తీనా విమోచన సంస్థకో సహా సభ్యులుగా వుండాలని ఈజిప్టు తక్షణమే జెనీవా శాంతి సభకు పిలువాలని బోవియట్, ఈజిప్టులు నేడు సంయుక్తంగా ఒక ప్రకటన చేశాయి

బోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో మూడు రోజుల పర్యటన అనంతరం ఈ సంయుక్త ప్రకటన వెలువడింది.

సమస్యను అందువల్ల పరా కమిటీని నియమించవలసిన అవసరం లేదని తాజిస్తున్నారు

## ఎరువుల పంపిణీ పరిశీలనకై కమిటీ

### శాసనసభలో ముఖ్యమంత్రి వెలడి

హైదరాబాద్, ఫిబ్రవరి 5

రసాయన ఎరువుల పంపిణీ విషయంలో లోటుపాట్లు పరిశీలించేందుకు వ్యవసాయ మంత్రి శ్రీ కొత్తపాలెం త్వరలో శాసన సభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తారని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసనసభలో చెప్పారు.

అంతకు ముందు పబ్లిక్ పద్దుల సంఘ శ్రీ తమ్మెలా వెంకటరావు వ్యవసాయ మంత్రి తరపున శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రానికి కేటాయించిన రసాయనఎరువుల నిల్వలో 30శాతంపై కంట్రోలు రద్దుచేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని అన్నారు.

ఎరువుల పంపిణీ కాకపోవడం అందాలు ఇప్పుడొచ్చి రావడం, ఇంకా కొన్ని చోట్ల కార్డుల పంపిణీ కాకపోవడం ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చాయి

ప్రతి పేపర్‌లో వేసే ఎంటర్‌మెంట్ ఎరువుల కోటా నిర్ణయించేదానికి బదులు రైతులకు గత పెట్టి, మాగాణి భూముల ఆధారంగా ఎంత ఎరువు ఇవ్వాలనది నిర్ణయించాలని శ్రీ మందిపాటి నాగిరెడ్డి సూచించారు,

ఎరువుల డీలరు ఒక కోటి రూపాయలు వసూలు చేసి ఎరువులపై కంట్రోలుకార్డులపై ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నారని, కంట్రోలు రద్దు చేయబోమని ప్రభుత్వం హామీ యివ్వాలని శ్రీ చేకూరి కాశయ్య అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సమాధానమిస్తూ ప్రభుత్వం ఎవరి వత్తిడికీ లొంగదన్నారు. ఈ సంవత్సరం కేంద్రం కోటాలోనుండి నన్నా ఎక్కువ ఎరువులు వస్తాయని, వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువ లభిస్తాయని ఆశిస్తున్నామన్నారు.

ఎంపీఎల్‌లో లోటుపాట్ల గురించి ప్రస్తావిస్తూ ప్రభుత్వం వ్యవసాయదారుల అభిప్రాయాలు తీసుకొని తగు నిర్ణయం తీసుకొంటుందని చెప్పారు. వ్యవసాయ మంత్రి వీలైనంత త్వరలో శాసనసభ్యుల సమావేశం ఏర్పాటు చేస్తారని ముఖ్యమంత్రి చెప్పారు.

### పట్టణ ఆస్తులు

పట్టణ ప్రాంతాల్లోని భోస్తాలా ఇదలు యింపుల విషయాన్ని రద్దు చేసేదిలేదని రెవిన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి శ్రీ ఎల్. వెంకటరత్నం ప్రశ్నకు జవాబుగా చెప్పారు

భోస్తాలలో ఇళ్ళు వున్నట్లుగా ముని సిపాలిటీలనుండి సమ్మతి రికార్డులు దొంగతనంగా సంపాదించి స్థలాలు క్రమబద్ధీకరిస్తున్నారనిదీపై విచారణ జరిపాలని శ్రీ శ్రీకృష్ణ కోరారు. దీనిపై విచారణ జరపడం సాధ్యంకాదని మంత్రి చెప్పారు. అయితే ఇకముందు స్థలం అమ్మే వ్యక్తి తన స్థలంలో ఎప్పుడు ఇళ్ళు కట్టిస్తే ఒక ప్రకటన ఇవ్వాలా చేస్తామన్నారు

కేంద్రం అన్నమాట ప్రకారం పట్టణ ఆస్తుల పరిమితి తగ్గాన్ని తేవడంలో విషయమైవుంది రాష్ట్ర ప్రభుత్వమే ఆ తగ్గాన్ని తేవాలని శ్రీ శ్రీకృష్ణ శ్రీ పంకా సత్య నారాయణ కోరారు

ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వం తగ్గాన్ని తేవన్నదని, ఒకవేళ కేంద్రం తీసుకురాలేకపోతే అప్పుడు ఆలోచిద్దామని అన్నారు

### సైకిల్‌పై డబుల్స్

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోను సైకిల్‌పై ఇద్దరు ప్రయాణం చేయడాన్ని 1974 ఆగస్టు 22 నుండి అనుమతించినట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శ్రీ యం. నాగిరెడ్డి ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

### విజయవాడ మున్సిపాల్టీ దావా

విజయవాడ మున్సిపల్ స్కూల్ ఉపాధ్యాయ సంస్థను స్వాధీనం చేసుకొన్నందుకు నష్ట పరిహారం రాబట్టడానికి మున్సిపాలిటీ ప్రభుత్వంపైన, ఆంధ్రప్రదేశ్ విద్యుత్శక్తి బోర్డుపైన దావా వేసిన మాట వాస్తవమని విద్యుత్ మంత్రి శ్రీ రాజారాం శ్రీ డి. రామారావు ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఈ విజ్ఞాపనాన్ని సానుభూతి పూర్వకంగా పరిష్కరించడానికి విద్యుత్, మున్సిపల్ శాఖల మంత్రులు సంప్రదింపులు జరుపుతున్నారని శ్రీ రాజారాం చెప్పారు.

మున్సిపల్‌మంత్రి శ్రీ బల్లా సుబ్బరాయుడు ఈ ప్రశ్నకు జవాబిస్తూ ఈ విజ్ఞాపనం గత పది సంవత్సరాలకు పైగా అపరిష్కృతంగా వుందన్నారు

కాం. విద్యుత్‌మంత్రి, విద్యుత్శక్తి బోర్డు చైర్మన్ ఇటీవలనే ప్రాథమిక సానుభూతి జరిపామని, విజ్ఞాపనాన్ని త్వరలోనే సానుభూతి పూర్వకంగా పరిష్కరించగలమని అయన చెప్పారు

## కృష్ణకాంత్‌కు వాయలార్ రవి నిరసన

కాచిన్, ఫిబ్రవరి 5

నేడు అనలు సంపూర్ణ కాంగ్రెస్, అయ్య ప్రకారం మధ్య లేదనీ కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల మధ్యనే యీ పోరాటం ఉన్నదనీ నిన్న పెంగుళూరులో కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు శ్రీ కృష్ణకాంత్ చేసిన వ్యాఖ్యను కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు శ్రీ వాయలార్‌రవి నిరసించారు

అనలు సమస్యను పక్కదారి పట్టించడానికి కృష్ణకాంత్ యిల్లిస్తున్నారని ఇక్కడి పత్రికా గోష్ఠిలో ఆయన అన్నారు అయ్యప్రకాశ్ నారాయణ ఉన్న అభివృద్ధి నిరోధక శక్తులు పడుపుతున్న హానిని ఉన్నమే నేడు భారత ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న అసలు సమస్య అని ఆయన చెప్పారు.

సమస్యను వక్రీకరించి, వాస్తవాలకు తప్పుడు భాష్యం ఇవ్వడానికి కృష్ణకాంత్ ప్రయత్నిస్తున్నాడని చెప్పారు తనకిష్టమైన కాంగ్రెస్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అని తన స్వయంగా చెప్పాడు. శ్రీమతి గాంధీని కొంగిలించడం తన ఉద్దేశ్యం కాదని కృష్ణకాంత్ ఒక్కడే చెప్పుకుంటున్నాడన్నారు.

కాంగ్రెస్ కమ్యూనిస్టుపార్టీల సంబంధాల గురించి కృష్ణకాంత్ ఇచ్చిన ఉద్దేశ్యాన్ని పొంది, బాగా మైనదేనన్నారు శేషగిరి ఐక్యసంఘటన ప్రభుత్వం సుస్థిరంగా ఉండి ఎన్నో ప్రగతికర తర్జన అమలు చేసిందన్నారు

అలాంటి ప్రకటనలు అయ్యప్రకాశ్ ఆందోళనకారు, మార్క్సిస్టు పార్టీ కిమాత్రమే తోడ్పడతాయన్నారు.

### పార్టీలోనే పెద్ద శత్రువు

కాంగ్రెస్‌కు పెద్ద శత్రువు పార్టీలోనే ఉంది అభివృద్ధి నిరోధక శక్తులను ఐక్యపరచడంద్వారా పార్టీ కార్యకర్తలను గందరగోళపరచడానికి వీరు యత్నిస్తున్నారని చెప్పారు. ఇలాంటి వారిని బహిర్గతంచేసి తగిన స్థానాలలో ఉంచడానికిదే అదను అన్నారు.

కాంగ్రెస్‌లో దొరకడిన కొంతమందికి ఇంకా ఎంత పాత ప్రభువులమీద భక్తి ఉంది. వాళ్లు ప్రగతిశీలురిలాగా ముసుగు వేసుకుని అభివృద్ధి నిరోధక శక్తుల్ని రహస్యంగా బలపరుస్తున్నారు అనిఅన్నారు.

### జె. పి. ఉద్యమంవల్ల కాంగ్రెస్‌కే లాభమని కృష్ణకాంత్

బెంగుళూరు, ఫిబ్రవరి 5

అయ్యప్రకాశ్ ఉద్యమంవల్ల కాంగ్రెసుకు ముప్పు లేకపోగా ప్రయోజనం ఉందని కాంగ్రెస్ పార్లమెంటుసభ్యుడు కృష్ణకాంత్ అన్నారు.

నిన్న యిక్కడ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగిస్తూ అసలు నిన్న ప్రయోజనాలు సంపూర్ణ కాంగ్రెస్ కమ్యూనిస్టుపార్టీల మధ్యనే ఉంటాయని చెప్పారు. కాంగ్రెసును బలహీనపరచి దీర్ఘడమే తమ అసలు ఉద్దేశమని విజయవాడలో జరిగిన కమ్యూనిస్టుపార్టీ మహాసభలలో స్పష్టంగా చెప్పిందన్నారు. ప్రధానమంత్రిని అధికారం నుండి తొలగించడం కూడా కమ్యూనిస్టుపార్టీ లక్ష్యమన్నారు

అయ్యప్రకాశ్ అధికారం చేపట్టాలనే ఉద్దేశంలేదు కృష్ణకాంత్ చెప్పారు.

### శశిభూషణ్ డిమాండ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

శ్రీ అయ్యప్రకాశ్ నారాయణ నడుపుతున్న ఉద్యమం బిహార్ ఉద్యమాలను బలపడుతున్న శ్రీ కృష్ణకాంత్ లాంటివాడు కాంగ్రెసులో చేరండా శుద్ధిచేయాలని శ్రీ శశిభూషణ్ నేడు యిక్కడ డిమాండ్ చేశారు

శ్రీ కృష్ణకాంత్, పార్లమెంటులోగల ఆయన మాజీ ప్రజాసోషలిస్టుపార్టీ అనుచరులు 15 మంది సోవియట్ వ్యతిరేక, నెహ్రూ వ్యతిరేక వున్నారనిగలవారని ఆయన అన్నారు

## మేఘాలయలో 11 మంది మంత్రులు

షిల్లాంగ్, ఫిబ్రవరి 5

రేపు మరో నలుగురు కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనుండడంతో మేఘాలయలో ప్రస్తుత మంత్రివర్గం సంఖ్య 11కు చేరుకుంటుంది

విధి కాలపై యింకా ఎక్కువ శ్రద్ధ వహించవలసి మంత్రుల సంఖ్య పెంచడం అవసరమని ముఖ్యమంత్రి శ్రీ సంగ్మా పత్రికల వారికి తెలిపారు

## ప్రతి కొనుగోలు కార్పొరేషన్‌కు సాధ్యంకాదు

హైదరాబాద్ ఫిబ్రవరి 5

గుంటూరు ప్రాంతంలో పండిన పొదుగు పంట ప్రతిని ప్రతి కార్పొరేషన్ కొనే అవకాశాలను కేంద్ర వ్యవసాయశాఖ సెక్రటరీ మంత్రి శ్రీ ఎ ఎ సింగ్ నేడు తోసిపుచ్చారు

కార్పొరేషన్ మార్కెటింగ్‌లో ప్రవేశించడం మంచి పద్ధతి ధరలు పెరగడానికి అయన అన్నారు. అయితే ఈ విధానాలు ఎదురవుతాయని ఆయన అన్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందని అయన అన్నారు.

## జువూ మసీదు వద్ద ప్రశాంత పరిస్థితి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

గత ఆదివారం అల్లరులు జరిగిన జామా మసీదు ప్రాంతంలో పరిస్థితి ప్రశాంతంగా వుంది

పరిస్థితి పూర్తి అదుపులో వున్నదని డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ శ్రీ సుధీర్‌కుమార్ చెప్పారు.

గత రాత్రి పోలీసులు 15 మందిని అరెస్టు చేశారు. దీనితో అరెస్టుల సంఖ్య 450 కి పెరిగింది

తిరిగివచ్చిన తప్పిపోయిన వారికుటుంబాలు ఆనందాశ్రువులు నిండిన కళ్లతో ఎదురుచూడడం అడిగినవారికి చెప్పారు. దాదాపు చాలా దాదాపుగా ఎడతెరపి వ్యాపార కేంద్రాలు నేడు వర్తకరోజు కూడా మూత పడివున్నాయి

## భారత్ ఇబ్బందులపట్ల సౌదీఅరేబియా సానుభూతి

టోంబాయి ఫిబ్రవరి 6

నూనెధరల పెరుగుదలవల్ల భారతదేశం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తమదేశం పూర్తిగా గుర్తించిందని సౌదీఅరేబియా పెట్రోలియం శాఖ మంత్రి అహ్మద్ జాకీ యామని నేడిక్కడ తెలియజేశారు. ఈ ఇబ్బందులను తొలగించే బాధ్యతలను తమ దేశం అంగీకరించిందని అన్నారు

కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయా సమావేశానికి అధ్యక్షత వహించారు.

## అస్సాం అసెంబ్లీ బడ్జెట్ సమావేశం ప్రారంభం

దిస్పూర్, ఫిబ్రవరి 5

అస్సాం శాసనసభ బడ్జెట్ సమావేశం నేడు ప్రారంభమయింది. రాష్ట్రగవర్నర్ ప్రారంభోపన్యాసం మిస్తుండగా ప్రతిపక్ష సభ్యులు తరచుగా అర్థంతరం చెప్పారు

గవర్నర్ శ్రీ యల్ ఏ సింగ్ తన ప్రసంగాన్ని ప్రారంభించగానే, ప్రతిపక్ష యునైటెడ్ లెఫ్ట్ పార్టీ డిప్యూటీ నాయకుడు శ్రీ దులాల్ కంద్ర దాసులా, అకలిదాపులపై కాపు ప్రతిపాదించిన బాయిదా తీర్మానాన్ని ముందుగా తీసుకోవాలని పట్టుబట్టారు

గవర్నర్ సాంప్రదాయక ప్రసంగం కంటే మీ అంశం చాలా ముఖ్యమైనదని అయనన్నారు

తన పీఠంలో జూర్నానవలసిందిగా శ్రీ దాదుకాను స్పీకర్ ఎన్నిక చేసినప్పటికి నిరసన లేకపోయింది ఫలితంగా కొంచెం సేపు గవర్నర్ ప్రసంగం ఏమీ వినిపించలేదు

## ప్రభుత్వేతర స్కూళ్ళ టీచర్లకు లిబరలైజు పింఛన్లు ఆలోచనలో వున్నటు మంత్రి సమాధానం

హైదరాబాదు, ఫిబ్రవరి 5

రాష్ట్రంలోని ప్రభుత్వేతర పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కూడా లిబరలైజ్డ్ పింఛన్ నిబంధనలను విస్తృతపరచే అంశంపై ప్రభుత్వం పరిశీలన జరుపుతోందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ యం ఏ. కృష్ణారావు శాసనమండలిలో నేడు చెప్పారు.

శాసనమండలిలో ఉపాధ్యాయ ప్రతినిధులు వలువురు వేసిన ప్రశ్నలకు మంత్రి పై సమాధానం చెప్పారు.

దీనితో జవాబితాలో పొందుపరచబడిన యితర ప్రశ్నలకుకూడా సమాధానం యివ్వడానికి వీలుగా శాసనమండలి కైత్మన్. ప్రశ్నోత్తరాల సమయాన్ని మరోగంటసేపు పొడిగించవలసి వచ్చింది

ప్రభుత్వేతర స్కూళ్ళలో రిటైరైన ఉపాధ్యాయులకు సంబంధించిన సమాధానం ప్రభుత్వంవద్ద కలదని, ఇలా సమస్యపై ఉపాధ్యాయసంస్థల ప్రతినిధి శక్తులతో చర్చలు జరుపుతామని మంత్రి చెప్పారు

## మేధావులు నియంత్రుత్వం

### చైనా మాతనరాజ్యాంగంపై ప్రావ్దా విమర్శ

మాస్కో, ఫిబ్రవరి 6

చైనా నూతన రాజ్యాంగం ప్రజల హక్కులు, స్వేచ్ఛలను తీవ్రంగా దెబ్బతీసి "మావోయిస్టు నైపుణ్య పెత్తందారీ ముఠా హక్కులనే వర్తించింది"అని ప్రావ్దా పేర్కొంటుంది.

నిన్న ఒక ప్రధాన వ్యాసంలో అధికారిక ఇలా రాసింది: "అధికారం ప్రజలకు కాక అయోనెల్లు కుండుంచన్న మావోయిస్టుల కనన మేరకు ఆమోదించబడిన నూతన రాజ్యాంగంపల్లి చైనా ప్రభుత్వం కొత్త ప్రజాతంత్ర వ్యతిరేక స్వభావం తెల్పుకుంది."

గత నెల ఆమోదించిన రాజ్యాంగం "అంతకు ముందున్న రాజ్యాంగం వంటిది కాదు 1954 రాజ్యాంగ సూత్రాలను నూతన పత్రాల్లో తీవ్రంగా మార్చాడు...ప్రపంచ శాంతి, మానవాళి ప్రగతి - ఈ మహత్తర లక్ష్యాలకై పాగే పోరాటమే చైనా విధాన, అంతర్జాతీయ వ్యవహారాలలో ఇది తిరుగు లేనిది" అనే సిద్ధాంతం కొత్త పత్రంలో లేదు. దీనికి బదులు యుద్ధానికి సిద్ధం కండి" అని "సామ్రాజ్యవాదం, సోషల్ సామ్రాజ్యవాదం అగ్ర రాజ్యాల పెత్తనానికి,వారి దురాక్రమణలూ, యుద్ధాల ఎదుర్కోవడానికి వ్యతిరేకంగా పోరాటం" అనే మాటలు చేర్చాడు. సోవియట్ కమిటీ వెళ్ళిపోయిన విషయాన్ని కప్పిపెట్టడానికి సోషల్ సామ్రాజ్యవాదం పై ఆరోపణలకు ఎలాంటి ముఠా తలపడిందని ప్రావ్దా విమర్శించింది

కొత్త రాజ్యాంగం "ఎన్నికల వ్యవస్థ గురించి ఒక్కముక్క చెప్పదు వారికి ప్రజలపై నమ్మకంలేదు అందుకే అనేక తరాల పోరాట ఫలితంగా సాధించుకున్న ప్రజాతంత్ర విజయాలను వదలకు లేకుండా చేయడానికి వారు యత్నిస్తున్నారు." అని తెలిపింది.

## మరింత దిగజారిన అమెరికా ఆర్థికస్థితి

### ఫోర్డ్ వెల్డడి

హనోల్డ్, ఫిబ్రవరి 5

అమెరికా ప్రజల జీవన ప్రమాణం మరింత ఎడిపోతున్నదనీ, నిరుద్యోగం ఇంకా ఎక్కువవుతుందనీ నిరంతరం పెరిగిపోయే ఇంధనం ధరల్ని అరికట్టాల్సి ఉంటుందనీ అధ్యక్షుడు గెరాల్డ్‌ఫోర్డు నిన్న పార్లమెంటు కిచ్చిన ఆర్థిక నివేదికలో పేర్కొన్నాడు.

ఈ ఏడాది నిరుద్యోగం 8 శాతానికి పైగా ఎక్కువవుతుంది. 1976 ప్రారంభం వరకూ 8 శాతానికి పైనే ఉంటుంది అంటే దాదాపు 72 లక్షల మంది నిరుద్యోగులవుతారు - అని అధ్యక్ష ఆర్థిక సలహాదారు చెప్పారు.

గత ఏడాది చివర నాలుగు నెలల్లో ఆర్థిక స్థితి మాము అనుకున్నదానికంటే తీవ్రంగా ఉందనీ, అధ్యక్ష ఆర్థిక సలహాదార్లు దీన్ని ముందుగా ఊహించలేక పోయారనీ అన్నారు.

## బెంగాల్ ఎన్నికల్లో పాల్గొనే సమస్య

### జ్యోతిబాసు వివరణ

గౌహతి, ఫిబ్రవరి 5

వచ్చే నెలాఖరి వల్లను బెంగాల్ పార్లమెంటరీ ఎన్నికల్లో తమ పార్టీ పాల్గొంటుందా? లేదా? అన్నది అప్పుడు స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరిగే పరిస్థితిపై ఆధారపడి ఉంటుందని మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబాసు అన్నారు

పౌర హక్కులు, స్వేచ్ఛాయుతమైన ఎన్నికల కోసం నిండిశేట్ నాయకుడు శ్రీ పి. సి. సేన్ సాగించే ఉద్యమంలో తమ పార్టీ చేరుతుందన్నారు ఈ హక్కుల సాధనకు పదనిర్మాణ పమిలిలోకూడా చేరతామని నిన్న ఇక్కడి పత్రికా గోష్ఠిలో చెప్పారు.

మరి బిహార్‌లో జె పి. సాగించిన ఉద్యమంలో చేరలేదెందుకని విలేకరులు అడిగారు. వల్లను బెంగాల్‌లో పి. సి. సేన్ ఉద్యమానికి తామిచ్చే తోడ్పాటు పౌరహక్కుల రక్షే పరిమితమై ఉంటుందన్నారు. "పౌర హక్కుల సమస్యపై ప్రగతిశీలురు, అభివృద్ధి నిరోధకులు ఉండడాన్ని అర్థిక సమస్యలంటే అని వేరు" అన్నారు

జనసంఘ్ పార్టీ ఉండడంవల్ల బిహార్‌లో జె పి ఉద్యమం బలహీనపడి పోయిందన్నారు.

కాన్పూరు, ఫిబ్రవరి 5

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రభుత్వంతో సహకరించవలసిందిగా విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు వాణిజ్య చేతలను కోరారు.

## కెన్నెడీ హత్యలో సి. ఐ. ఎ. హస్తం

వాషింగ్టన్, ఫిబ్రవరి 5

సి. ఐ. ఎ. జరిపిన కుట్రకు అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ కెన్నెడీ బలి అయాడని రాక్‌ఫెల్లర్ కమిషన్ ముందు విడుదిస్తూ రిక్ గ్రిగరీ నిన్న సాక్ష్యం ఇచ్చారు.

గ్రిగరీ సాక్ష్యంపైనుండు కెనెడీహత్యపై ఒక తులనాత్మకం, పత్రికలో ఫొటో ఆధారంగా ఈవిషయం చెప్పాడు. గతంలో విచారణ జరిపిన వారెన్ కమిషన్ ఈ రెంటినీ పరిశీలించింది

నిన్నటి పత్రికా గోష్ఠిలో, అతనిచ్చిన చిత్రం, పత్రికలోని ఫొటో మాసిన అడినాయి కెనెడీ హత్యకు సంబంధించిన ఈ ఫొటోలో వాటర్ గేట్ కుట్రదారులైన హోవర్డ్‌హంట్, ఫ్రాంక్ స్టర్గిస్ ఉన్నారు

## బెంగాల్ ఎన్నికల్లో పాల్గొనే సమస్య

### జ్యోతిబాసు వివరణ

గౌహతి, ఫిబ్రవరి 5

వచ్చే నెలాఖరి వల్లను బెంగాల్ పార్లమెంటరీ ఎన్నికల్లో తమ పార్టీ పాల్గొంటుందా? లేదా? అన్నది అప్పుడు స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరిగే పరిస్థితిపై ఆధారపడి ఉంటుందని మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబాసు అన్నారు

పౌర హక్కులు, స్వేచ్ఛాయుతమైన ఎన్నికల కోసం నిండిశేట్ నాయకుడు శ్రీ పి సి. సేన్ సాగించే ఉద్యమంలో తమ పార్టీ చేరుతుందన్నారు ఈ హక్కుల సాధనకు పదనిర్మాణ పమిలిలోకూడా చేరతామని నిన్న ఇక్కడి పత్రికా గోష్ఠిలో చెప్పారు.

మరి బిహార్‌లో జె పి. సాగించిన ఉద్యమంలో చేరలేదెందుకని విలేకరులు అడిగారు. వల్లను బెంగాల్‌లో పి. సి. సేన్ ఉద్యమానికి తామిచ్చే తోడ్పాటు పౌరహక్కుల రక్షే పరిమితమై ఉంటుందన్నారు. "పౌర హక్కుల సమస్యపై ప్రగతిశీలురు, అభివృద్ధి నిరోధకులు ఉండడాన్ని అర్థిక సమస్యలంటే అని వేరు" అన్నారు

జనసంఘ్ పార్టీ ఉండడంవల్ల బిహార్‌లో జె పి ఉద్యమం బలహీనపడి పోయిందన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రజాపనులశాఖ

క్రిష్ణా — గోదావరి మురుగుకాల్వల మరమ్మత్తు పథకము

# టెండరు నోటీసు

నెం. 11/1974-75 నెం. 420 యమ్ తేది 23—1—75

వేరువేరుగా సీలువేసిన కొండరు, ఈ దిగువ పనులకు సరియైన తరగతియందు నమోదుకాబడిన కాంట్రాక్టరులనుండి మూసరింపెండింగు ఇంజనీరు, ప్రజాపనులశాఖ స్పెషల్ డ్రయినేజి సర్కిలు, ఎలూరు వద్దనుండి గోదావరిజిల్లా వారి కార్యాలయములో ది 27—2—75 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు తీసుకొనబడును

కొండర్లు అదేరోజున మధ్యాహ్నం 3.30 గంటలకు పనిచు కొండరుదార్లు, తేదీ వారి అనుమతి పొందిన ప్రతినిధులు సమక్షములో తెరువబడును.

| క్రమ నెం. | పని వివరము | ప్రకటన ధరపత్రము నొక్కము: బలము లేక బ్యాంకు డిమాండ్ డ్రాఫ్టు | బ్యాంకు గ్యారంటీ | కాంట్రాక్టు పారం | పని పూర్తి చేయు కాలము | కొండరు షెడ్యూలు ధర అక్షరాలతో సహా (తిరిగి అమ్మకపు పన్నుతోసహా) |
|---|---|---|---|---|---|---|
| 1. | తూర్పు గోదావరి జిలా సెంట్రల్ డెల్టాలోని మరమ్మతుకాలువ మురుగుకాలువ మరమ్మత్తు చేయుట కి.మీ. 0.00 నుండి 6.00 వరకు | రూ 1080/- | రూ 720/- | ఎల్.ఎస్. | 3 నెలలు | రూ 30.35 |
| 2. | డిటో - డిటో కి.మీ 6.00 నుండి 10.18 వరకు | 1020/- | 680/- | " | " | " |
| 3. | డిటో - డిటో కి.మీ. 10.18 నుండి 13.33 వరకు | 900/- | 600/- | " | " | " |
| 4. | డిటో - డిటో కి.మీ. 13.33 నుండి 19.40 వరకు | 1350/- | 900/- | " | " | " |
| 5. | డిటో - డిటో కి.మీ. 19.40 నుండి 24.00 వరకు | 840/- | 560/- | " | " | " |
| 6 | తణుకు గోదావరిజిల్లాలోని నందికోడు మురుగుకాలువ మరమ్మత్తు చేయుట కి.మీ. 00.0 నుండి 2.40 వరకు | 975/- | 650/- | ఎల్ ఎస్, | 3 నెలలు | 40.35 |

1 కొండరు మూసరింపెండింగు ఇంజనీరు, ప్రజాపనులశాఖ స్పెషల్ డ్రయినేజి సర్కిలు, ఎలూరు వారి గో॥ జిల్లా ఆంధ్రప్రదేశ్ అను చిరునామాను, కాంట్రాక్టరు పేరు, పని వివరము; కవరుపై క్రాసు సీలువేసిన కవర్లలో పంపవలయును

2. కొండరు షెడ్యూళ్ళ కొరకు ధరపత్రాలు తీసుకొనుటకు ఆఖరు తేది 18—2—1975

3 కొండరు షెడ్యూలు అరీదు క్రింద్రలో 882 పి డబ్బు రెమిటెన్సు పని పి డబ్బు 111 అదర్ రెమిటెన్సు, స్పెషల్ డిపాజిట్ ఇంజనీరు, ప్రజాపనులశాఖ, డ్రయినేజి డివిజన్, నెం 1 కాకినాడ తూ॥ గో॥ జిల్లా వారి పేరుపై (1 నుండి (5) అంకెలుగల, పరియ డ్రయినేజి డివిజన్ నెం 2 ధరపరము పశ్చిమ గో॥ జిల్లా వారి పేరుపై అనుటకు నెంబరు (6) కు జమకట్టి తన తరపున కొండరు షెడ్యూళ్ళ కొరకు పంపు ధరపత్రములకు జతపరచవలెను మీకు యే ఒకగల కాంట్రాక్టరుగా నమోదు అయినది. తెలుపు నమోదు ప్రతము కూడా ధరపత్రములకు జతపరచవలెను.

4, కొండరు షెడ్యూళ్ళ మూసరింపెండింగ్ ఇంజనీరు, ప్రజా పనులశాఖ స్పెషల్ డ్రయినేజి సర్కిలు ఎలూరు, పశ్చిమ గోదావరిజిల్లా వారి కార్యాలయములో ది 28-2-75 నుండి 24-2-75 వరకు అపీసు పనివేళలు కాలములో స్వయముగా పొందవలెను.

5. పనిని మూసరింపెండింగ్ ఇంజనీరుగారు, ఎట్టి కారణము చూపకయే ఏ కొండరునయినా లేక అన్ని కొండర్లను తిరస్కరించుటకు హక్కు కలిగియున్నారు.

తే. జగన్నాధరావు,

మూసరింపెండింగు ఇంజనీరు, స్పెషల్ డ్రయినేజి సర్కిల్, ఎలూరు, పశ్చిమ గోదావరిజిల్లా

No. 154/Adv/75/3-2-75.


# రేడియో

శనివారం ఫిబ్రవరి 8

శక 1896 మాఘ 19

## హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. 714 కి॥హెర్ట్జ్

6.00 వందేమాతరం; 6.10 భక్తిరంజని; వేంకటేశ్వర స్తుతి; 7.15 సంగీత శిక్షణ (వి. నుండి) 7.30 చిత్రసీమ - అమాయకురాలు, భక్తతుకారాం, పంచతంత్రహృదయాలు; 7.45 సంగీత సుధ - ద్వారం వేంకటస్వామినాయుడు; వయోలిన్; 8.20 - వి శత గోపన్; 1.10 చిత్రసీమ - దేవుడమ్మ, ఇలు ఇల్లాలు, అమాయకురాలు తండ్రి, డాక్టర్ చక్రవర్తి; 2 10 లలిత సంగీతం - అనమయ్య, సీత, అబ్బాయి, జిక్కి, విజయకుమారి; 5.30 లలిత సంగీతం (వి. నుండి); 8 00 మీరు కోరిన పాటలు; 9.15 మీ ఇంటికో నమస్కారం నాటిక విడుదల్ రాకేశ్; 9 30 లలితధారత సంగీత కార్యక్రమము; 11.10 ప్రసార సమాప్తి

## విజయవాడ

357.1 మీ. (840 కి॥హెర్ట్జ్)

6.00 వందేమాతరం; - బి॥ రామయ్య; 6.05 భక్తిరంజని - దేవభక్తి గేయం శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, అన్నమాచార్య కృతులు. 7.15 సంగీత శిక్షణ (వీణ యస్లలు); 7.45 'రంగస్థల'; 11.45 చిత్రతరంగిణి; 14.00 శాస్త్రీయ సంగీతం; 1.20 కల్పలత; 2.10 వేణు లలితాదేవి (వీణ); 5.30 లలిత సంగీతం; 6.40 యస్. కారదా కృష్ణశ్రీ (లలిత సంగీతం); 8 00 యువవాణి; 8.30 యస్. కారదా కృష్ణశ్రీ - లలిత సంగీతం; 9 15 నాటిక (హై నుండి); 9 30 లలిత భారత సంగీత కార్యక్రమం; 10.30 ప్రసార సమాప్తి.


SEVENTH NATIONAL BOOK FAIR

CITY CENTRAL LIBRARY
ASHOK NAGAR HYDERABAD

7-16 FEBRUARY 1975 3 to 9-30 p.m. daily

- భారతీయభాషలలోనూ, ఆంగ్లంలోనూ వేలాదిపుస్తకములు కనులందుగొలిపే ప్రదర్శన
- భారతదేశ మంతటాగల ప్రముఖ పుస్తక ప్రచురణకర్తలు పాల్గొంటున్నారు
- పుస్తక ప్రియులకు అనుదైన అవకాశము

నేటి కార్యక్రమం :

సాయంత్రం 5 గంటలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ పి. జగన్మోహన్ రెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు సభకు అధ్యక్షత వహిస్తారు

ప్రజలకు సా॥ 6 గం. తర్వాత ప్రవేశము అనుమతింపబడును.

నిర్వాహకులు : నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా.


## ఖేతి రాగి పరిశ్రమ ప్రధానిచే ప్రారంభం

జైపూర్ (రాజస్థాన్) ఫిబ్రవరి 5

జైపూర్‌లో నెలకొల్పిన రాగి పోత కర్మాగారం సముదాయానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రారంభోత్సవం చేయడంద్వారా ఫ్యాక్టరీ పని ప్రారంభించింది.

ప్రధాని ఇందిరాగాంధీ ఆదివారం పొద్దుగాలే కలిగిన రాగి, మూసలలోకి రావడం ప్రారంభమైంది ఈ ఫ్యాక్టరీలో సంవత్సరానికి 11 వేల టన్నుల ఎలక్ట్రోలిటిక్ కాపర్ ఉత్పత్తి చెయ్యబడుతుంది

ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ఉక్కుగనుల మంత్రి శ్రీ కుంభజిత్ యాదవ్ రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్ జోషీ హాజరయ్యారు.

రాగి ఉత్పత్తిగా స్వావలంబనపై పురోగతి కలిగిన జైపూర్ రాగి పరిశ్రమ పని ప్రారంభించడం ఒక ప్రధానమైన ముందడుగు.

## సౌదీ అరేబియా పెట్రోలియం మంత్రి భారత్ రాక

బొంబాయి, ఫిబ్రవరి 5

సౌదీ అరేబియా పెట్రోలియం మంత్రి షేక్ అహ్మద్ జాకీయా మంగళవారం ఇక్కడికి వచ్చారు.

ఆయనకు కాబోయే పెట్రోలియం మంత్రి షేక్ జమాల్‌కాబా పెట్రోలియం మంత్రిత్వశాఖ అధికారులు ఆహ్వానించారు.

కేంద్ర పెట్రోలియం మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా, మహారాష్ట్ర ఎగుమతి వృద్ధి మంత్రి శ్రీ రసిక్ జకారియా వారికి స్వాగతం చెప్పారు.

## మిశ్రా హత్యపై సి. బి. ఐ పరిశీలన

### త్వరలో పూర్తి చెయ్యాలని ప్రధాని ఆదేశం

న్యూఢిల్లి, ఫిబ్రవరి 5 విశ్వనాథ్ ఐదులోంది

బీహారులో సమస్తిపూర్ వద్ద గత నెల జరిగిన లలిత్ నారాయణ్ మిశ్రా హత్య విషయంలో కేంద్ర నేర పరిశోధక శాఖ వారి పరిశీలన పూర్తయినంత త్వరగా పూర్తి చెయ్యాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గట్టిగా ఆదేశిస్తూ వ్యక్తం చేస్తున్నట్లు

గత కొద్ది వారాలుగా ఆ వ్యవహారంపై సి. బి. ఐ దర్యాప్తు కొనసాగిస్తున్న దృష్ట్యా నెలవారీ ఆ కార్యక్రమం పూర్తి చెయ్యవలసిందిగా ప్రధాని వారికి కోరినట్లు కూడా తెలుస్తోంది.


త్వరలో వస్తున్నారు! వోలేటి రాధా సంజయ్ బిందు మరియు శత్రుఘ్ననిన్హా శంకర్ కపూర్ జితేంద్ర నటించిన

చోరీ చోరీ

నిర్మాత: కేవల్ జి. కపూర్ దర్శకత్వం: శంకర్ జైకిషన్

HELP! త్వరగా రక్షించండి!!

వోలేటి రాధా... శత్రుఘ్ననిన్హా

రిలీజ్ శ్రీతిరుమల ఎంటర్‌ప్రైజెస్

DEVI



ఉదయం ఆరింట్ నేడే విడుదల!

విజయకాడ—శేష్‌మహల్ (A/c)
వైజాగ్—గీత్ (A/c)
గుంటూరు—శ్రీవిజయలక్ష్మి
రాజమండ్రి—శ్రీవేంకటేశ్వర్ థియేటర్

రారాణి

ఈస్ట్‌మన్‌కలర్

నిర్మాత: మన్‌మోహన్ దేశాయ్
దర్శకత్వం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

సూపర్‌స్టార్ రాజేష్‌ఖన్నా మరియు ముంతాజ్

DEVI



ఆంధ్రదేశమంతటా విజయవంతముగా నడుస్తున్న

50 వ రోజు

రాజబాబు సమర్పించు
బాబ్ అండ్ బాబ్ ప్రొడక్షన్స్



కాస్ట్యూమ్ డిజైన్స్: రామారావు ఆర్ట్: రామకృష్ణ మేకప్: వెంకట్రావు కాస్ట్యూమ్స్: బాబు కెమెరా: కనకు దర్శకత్వం: శ్రీహరిరావు, దాసరి నారాయణరావు కథ: రాజబాబు డి.కుమార్‌జీ శ్రీరాజ్ సంగీతం: చక్రవర్తి ఆర్ట్: భాస్కరరాజు స్టిల్స్: మోహన్‌జీ-జగన్

ఎవరికివారే-యమునాతీరే!

స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: దాసరి నారాయణరావు
నిర్మాతలు: డి.కుమార్‌జీ శ్రీరాజ్

(Ramo Rao Ad) ఆంధ్రరఘురామ ఫిలింస్ తారకరామ్, టి.వి.ఎస్, నవభారత్, సైలాశ్రీ తారకరామ పిలిం (THARAKARAMA)


విశాలాంధ్ర పత్రిక సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : పి. రామచంద్రారావు, ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ—520004 R. No. 1138/57.